# Farewell ceremony to the Executive Director




## ఎయిమ్స్ డైరెక్టర్ భాటియా భువనేశ్వర్‌కు బదిలీ

**బీబీనగర్,ముద్రవిలేకరి:** బీబీనగర్ లోని అఖిల భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) మొట్టమొదటి డైరెక్టర్ గా పూర్తిస్థాయిలో పనిచేయడం చాలా సంతోషంగా వుందని ప్రస్తుత డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. బీబీ నగర్ ఎయిమ్స్ నుంచి ఆయన భువనేశ్వర్ ఎయిమ్స్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వైద్యులు, విద్యార్థులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో 2020 న బీబీనగర్ ఎయిమ్స్ కు పూర్తి స్థాయిలో డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ, వైద్యులందరి సహకారంతో ఆనాటి కాలంలోనే బీబీనగర్ ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ప్రణాళికతో ముందుకెళ్లి దాదాపుగా 80 శాతం ఆస్పత్రి పనులు పూర్తి చేశామని తెలిపారు. భాటియా బదిలీపై వెళ్లడం తమకు బాధాకరంగా ఉందని పలువురు వైద్యులు కంటతడి పెట్టారు. డైరెక్టర్ భాటియా కు మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆయన ఆస్పత్రి నుంచి బయటకు వెళ్తుండగా వైద్యులు, సిబ్బంది పూలు చల్లి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వికాస్ భాటియా కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్, సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా, నితిన్ అశోక్ జాన్, సంగీత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ముద్ర
Thu, 08 May 2025
epaper.mudranews.in/c/77323340

ny

ఈనాడు
epaper.eenadu.net

# కన్నీరు కారుతున్నా.. గర్వంగా వెళ్తున్నా..!

**ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా**

**బీబీనగర్, న్యూస్‌టుడే:** బీబీనగర్ ఎయిమ్స్‌కు పూర్తిస్థాయి మొదటి డైరెక్టర్‌గా పనిచేయడం గర్వకారణంగా ఉందని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. ఇక్కడ పనిచేసిన భాటియా భువనేశ్వర్ ఎయిమ్స్ డైరెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం ఆసుపత్రి ఆడిటోరియంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కరోనా కష్ట కాలంలో 2020 మే 8న బీబీనగర్ ఎయిమ్స్‌కు పూర్తిస్థాయి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించానన్నారు. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చొరవ, స్థానిక వైద్యులు సిబ్బంది తోడ్పాటుతో అనతి కాలంలోనే ఎయిమ్స్‌లో దాదాపు అన్ని విభాగాల వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని, ఎన్నో పరిశోధనలు చేసి కేంద్రం మెప్పు పొందామని గుర్తు చేశారు. ప్రణాళికలతో ముందుకెళ్లి 80శాతం ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తిచేయించామన్నారు.

◆ ఎన్నో సందర్భాల్లో తమను ప్రోత్సహించారని, బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందని కొందరు వైద్యులు కంటతడి పెట్టారు. పలువురు వైద్యులు, సిబ్బంది మెమొంటోలు అందించి సన్మానించారు. అనంతరం ఆయన తిరిగి ఆసుపత్రి నుంచి బయటకు వెళ్తుండగా పూలు చల్లి అభినందనలు చెప్పారు. ఆ సమయంలో డైరెక్టర్ బావోద్వేగానికి గురై అందరిని విడిచి వెళ్లడం బాధాకరంగా ఉందని చెబుతూ కంటతడి పెట్టారు. డిప్యూటీ డైరెక్టర్ బీపీన్ వర్గీస్, మెడికల్ పర్యవేక్షకుడు అభిషేక్ అరోరా, నితిన్ అశోక్‌జాన్, సంగీత సంపత్, తదితరులు పాల్గొన్నారు.



**బీబీనగర్ ఎయిమ్స్‌లో భాటియాపై పూలు చల్లుతూ వీడ్కోలు పలుకుతున్న వైద్య సిబ్బంది**